వాహిక సీరియల్ నవలల్లా — ఫోటోలతో సహా అదించేవాడు!

అలా ఒక్కో శీర్షికకు పది పదిహేను వేలు ఆర్జించేవాడు. అవే వ్యాసాలు ఇతర ఉత్తర భారతంలో ప్రచురింపబడే క్రైమ్ మేగజైన్స్‌కి అవే పంపేవాడు!

అవి అక్కడ రకరకాల మారుపేర్లతో హిందీలో, ఇంగ్లీషులో ప్రచురింపబడేవి. ఫలితంగా — నెలకు పది, పన్నెండు వేలు నికరాదాయం వుండడంతో — రియల్ క్రైమ్ ఫిక్షన్ వ్రాస్తూ బుల్లెట్ బైక్‌తో పాటు ఫోను వంటి అన్ని రకాల లక్జరీస్ ఎంజాయ్ చేస్తున్నాడు!

అతని భార్య వాసవి భర్తకు పూర్వాశ్రమంలో రంగస్థల నటనలో సహచరి! ఆమె ఒక పక్క ఒక చిల్డ్రన్స్ స్పెషలిస్ట్‌కు చెందిన పెద్ద క్లినిక్‌లో నర్సుగా పనిచేస్తూ అప్పుడప్పుడూ రేడియో, టి.వి. స్టేజీ ప్రోగాముల్లో నటిస్తుండేది.

వాసవి, రవికాంత్‌ను తోటి నటుడుగా ప్రేమించి పెళ్ళి చేసుకుని వుండడంచేత వాళ్ళ దాంపత్యం ఎంతో అన్యోన్యంగా వుండేది.

ఆమెకు మార్ఫియా ఇంజెక్షన్ ఇచ్చింది.

ఆ ఇంజెక్షన్ వల్ల తనకు మత్తు రాబోతున్నదని అర్థమైన ఆ తల్లి "అమ్మా నర్సమ్మా! నేను పోగానే నా కోసం ఎవరొచ్చినా వాళ్ళకు నన్నుగాని, నా బాబు శవాన్ని గానీ ఇవ్వకుండా, మా ఇద్దరినీ ఆసుపత్రి మనుషులెవరన్నా వుంటే వాళ్ళచేత పూడ్పించకుండా కాస్త దహనం చేయించమ్మా. నీకు పుణ్యముంటుంది! ఇదిగో చివరికి మిగిలిన ఈ బంగారు గాజు అందుకే నీకిస్తున్నాను" అంది దండం పెడుతూ.

వాసవి ఆ పిల్లల ఆసుపత్రిలో నర్సుగా ఏడెనిమిదేళ్ళుగా పనిచేస్తూ రకరకాల మనుషుల్ని చూసింది కాని ఎప్పుడూ ఏ తల్లీ చనిపోయిన తన పిల్లవాడితో దహనం చేయమని కోరగా వినలేదు.

వాసవికి ఆ మాటలు ఆశ్చర్యం కలిగించి, "ఎందుకమ్మా... ఎందుకు నువ్విలాంటి కోరిక కోరుతున్నావు?" అంది.

ఆ తల్లి ఓ క్షణకాలం కళ్ళు మూసుకుని ఏడుస్తూ వుండి "ఇతరులు వుసురు ఊరికే పోతుందనుకోవడం




ఇద్దరూ ఒకరి అభిరుచుల్ని మరొకరు గౌరవించుకుంటూ, ఒకరి పనులకు మరొకరు సహకారం అందించుకుంటూ వుండేవారు. వాళ్ళ అన్యోన్య దాంపత్యానికి చిహ్నంగా వాళ్ళకు అరవింద్ అనే పిల్లవాడు కలిగాడు.

శవాల మాయం — శీర్షికకు రహస్య సమాచారం అందించవలసిన రవికాంత్ కార్య రంగంలోకి దిగటానికి ముందు ఒక విచిత్ర సంఘటన జరిగింది.

వాసవి పనిచేస్తున్న క్లినిక్‌లో బ్రెయిన్ ఫీవర్‌తో చనిపోబోతున్న తల్లి, అదే బ్రెయిన్ ఫీవర్‌తో తనకంటే ముందే చనిపోయిన ఎనిమిదేళ్ళ పసివాడి శవాన్ని తననుంచి వేరుచేయడానికి అంగీకరించ లేదు.

పిల్లవాడు చనిపోయాడన్న షాక్‌తో — షాక్ అయి అప్‌సెట్ అయిన తల్లి — అలా తన పిల్లవాడ్ని తనకళ్ళముందు — తననుంచి దూరం చేసుకోవడం ఇష్టంలేక అలా ప్రవర్తిస్తున్నదేమోననుకున్నారంతా!?

కాని... చనిపోయిన పిల్లవాణ్ణి గుండెలకు హత్తుకుని... అతన్ని ఎంతకీ వదలకుండా ఏడుస్తున్న ఆ తల్లిని సముదాయించడానికి మరో మార్గంలేక — వాసవి

భ్రమమ్మా!! మనం చేసే పాపాలకు శిక్ష అనుభవించడానికి నరకం ఎక్కడో లేదు. ఇదిగో ఇక్కడే... ఇక్కడే వుందమ్మా! ఎందరు తల్లుల ఉసురు పోసుకున్నానో... ఇదిగో నా పదేళ్ళు నిండని బిడ్డకు మూరేళ్ళు నిండాయి" అంది గుండె అవిసిపోయేట్లు దుఃఖిస్తూ.

వాసవి ఆమెను ఓదారుస్తూ "ఊరుకోమ్మా... పిల్లవాడు పోయాడన్న దుఃఖంలో నీకలా అనిపిస్తున్నది. పాప పుణ్యాల భావన మన మనసులో వుండేదే!" అంది.

కాని ఆ తల్లి ఆ మాటలు కాదని తలూపుతూ "నువ్వు చెప్పేది ఇతరుల విషయమమ్మా! కాని... ఇదిగో ఈ చేతులతో కేవలం డబ్బు కోసం కొందరు పిల్లల్ని నేను, వీడి నాన్న కలిసి ఎత్తుకెళ్ళి ఒక దుష్టుడిచ్చే డబ్బుకు ఆశపడి చేయరాని పాపాలెన్నో చేశాం! అన్నెం పున్నెం ఎరుగని ఆ చిన్నారి పిల్లలు- మా మాయమాటలు నమ్మి... మా వెంట వస్తే... వాళ్ళు తాగే పాలలో ఈ చేతులతో మత్తు మందు కలిపి ఇచ్చానమ్మా! ఒకసారి ఒక పసిపిల్ల గ్లాసెడు పాలలో నేను కలుపుతున్నదేమిటో తెలియక అది పంచదార అనుకొని ఇంకాస్త వేయనూ... అంటూ వేయించుకుంది.

# కాలమ్ దాటని కథ



## దొరగారి దోసకాయ

"మీనా! టైమ్ అయిపోయింది! మళ్ళీ ఆలస్యమయితే మా దొరగారు విసుక్కుంటారు." వెళ్ళి పీట-వాల్చుకుని కూర్చుంటూ అన్నాడు సత్యం.

"ఏం కూర?" అడిగాడు ఆత్రంగా.

"దోసకాయ పులుసండి"

"తగలడ్డ పులుసు. దేశం గొడ్డుపోయినట్టు ఏ కూరా దొరకనట్టు రోజూ ఈ పనికి మాలిన కూర వండి నా ముఖాన పడేస్తున్నావు. తింటే తింటాడు లేకపోతేలేదు అనే ధీమా నీకు" అన్నాడు కోపంగా.

"ఛ ఛ అవేం మాటలండీ... అసలు తిని చూడండి ఎంత రుచిగా వుంటుందో... కిలో ముప్పై పైసలంటే మూడు కిలోలు తీసుకొని కాస్త కూర చేసి మిగిలింది దోస ఆవకాయ పెట్టాను" అంది మీనా.

"ఖర్మ. దోసావకాయ కూడా పెట్టావూ, ఇంకా నా తలకాయ కూడా పెట్టకపోయావా" అంటూ విసుగ్గా భోజనం చెయ్యకుండానే లేచి వెళ్ళిపోయాడు సత్యం.

సత్యం ఓ ప్రయివేటు కంపెనీ ప్రొప్రయిటరు గారి కారు డ్రయివరు. వాళ్ళు జమిందారీ ఫ్యామిలీకి చెందిన వాళ్ళు కాబట్టి, అందరూ దొరగారు అనటం పరిపాటి.

"ఏమోయ్ సత్యం వచ్చావూ! నీ కోసమే ఎదురు చూస్తున్నా. మనం వెంటనే పట్నం వెళ్ళాలి" అంటూ వచ్చి కారులో కూర్చున్నారు దొరగారు. పట్నంలో దొరగారి పనులన్నీ అయ్యే సరికి అయిదయ్యింది. ఇంటికొచ్చే సరికి ఎనిమిదయ్యింది. దొరగారి దగ్గర మంచి సెలవు తీసుకొని వస్తుండగా "భోజనం చేసి వెళ్ళరాదూ! పొద్దునగా ఏం తిన్నావో" అంది — అమ్మగారు.

అసలే కడుపులో ఆకలి. అందులో అమ్మగారు అడగటంతో కాదనలేక పోయాడు సత్యం. దొరగారి పక్కనే వడ్డించింది అమ్మగారు సత్యానికి కూడా.

విస్తట్లో దోసకాయ పులుసు, దోసావకాయ చూసే సరికి కళ్ళల్లో నీళ్ళొచ్చాయి సత్యానికి. మీనా గుర్తుకొచ్చింది.

"ఏమోయ్ సత్యం! దోసావకాయ బ్రహ్మాండంగా వుంది కదూ" దొరగారు అంటుంటే "ఆఁ-ఆ... అవును" అన్నాడు సత్యం అది తినటానికి ఏడుస్తూనే. మరి అంతకన్నా ఏమంటాడు? దొరగారే తినగా లేనిది నాకొద్దు అని నిక్కుపోతాడా! పాపం ఉదయం తాను కేక లేస్తే ఏడుపు ముఖం పెట్టిన మీనా వదనం కనిపించింది సత్యానికి దోసకాయ కూరలో.

—సుహాసిని